A1TV NEWS

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 67 గురువారం సెప్టెంబర్ 07 2023 పేజీలు 4. వేల :4 /

## నంద్యాల మున్సిపాలిటీలో సమస్యలు పరిష్కరించడానికి

# 14 మంది అధికారులు.

- మంగళ,గురు,శుక్రవారాల్లో అధికారులు వార్డుల్లో. - ఏ సమస్య వచ్చినా అధికారులకు ఫోన్ చేయండి.

-చిటికెలో సమస్య పరిష్కారం చేస్తారు. - టౌన్ ప్లానింగ్ సమస్యలు వుంటే.

- చీకట్లో 4 గంటలకు ఫోన్ చేయండి.- పడగొట్టాలన్న...సమస్య వున్నా అందుబాటులో వుంటారు.

...ప్రజలు అధికారుల నంబర్లు గుర్తుపెట్టుకోండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 06:

నంద్యాల పట్టణంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు మూడు రోజులు ప్రత్యేక సేవలు చేసేందుకు సిద్ధమయ్యారు.పట్టణం లోని 42 వార్డుల్లో 14 అధికారులకు వార్డులు విభజించి వారి ఫోన్ నంబర్స్ ఇచ్చారు.వారిలో 26,27,28,40,41,42 వార్డులకు కేటాయించిన అధికారుల ఫోన్ నంబర్స్ ఇవ్వకపోవడంతో ఎవరికి ఫోన్ చేయాలో అర్థం కాని పరిస్తితి.మరో అధికారి నరసింహ మూర్తి స్థానికంగా వుండరు,ఆయన కర్నూల్ లో వుంటూ రోజు వస్తూ పోతూ ఉంటారు.ఆ మూడు రోజులు నంద్యాలలో నే వుంటారు.ఎందుకంటే ఆయనకు విద్యోగ బాధ్యత ఎక్కువని తెలుస్తోంది.నిన్న తెల్లవారుజామున 4 గంటలకు ఆయన సిబ్బంది తో కలిసి ప్రవేటు స్థలం కు నోటీసులు కూడా ఇవ్వకుండా పడగొట్టి మరోసారి నంద్యాల చరిత్ర సృష్టించారు.వార్డుల్లో సమస్యలు అధికంగా వుండడంతో ఉన్నతాధికారుల అదేశాల మేరకు వార్డుల్లో అధికారులను కేటాయిస్తూ వారి ఫోన్ నెంబర్లు మి కోసం అందుబాటులోకి.

1.వెంకట దాస్..16,17,18 వార్డుకు 9849905860.
2. రమణ మూర్తి 22,23,24.9849906655.
3. జయ భారత్ రెడ్డి..34,35,36,9849907460.
4. శ్రీనివాస రెడ్డి.8,33,39.9849905506.
5.. మదు కుమార్..5,6,7,9849908005.




6.అంకిరెడ్డి..9,10,12..9491341044.
7.. లక్ష్మీనారాయణ..10,29,30..9849907458.
.8. శివ ప్రసాద్ రెడ్డి 9849908002.
.9. వి.ఎస్.నరసింహ మూర్తి.11,13,14,15...6302527210.
10... రానెమ్మ..20,21,25..9492943671.
..11.. రిజ్వానా..20,21,25 ఫోన్ నంబర్ ఇవ్వలేదు గమనించండి.
...12.. శివుడు నాయక్..40,41,42. ఫోన్ నంబర్ కేటాయించలేదు.
..13.. భాస్కర్ రెడ్డి..31,32..9398845595..14.. హిమ బిందు..37,38..9849906651. ఈ 14 మంది అధికారుల్లో ఇద్దరికీ మాత్రం నంబర్ లు కేటాయించలేదు వున్నతాది కారికి ఫోన్ చేయండి.ప్రతి మంగళ,గురు,శుక్ర వారాల్లో వార్డులో ఏ సమస్య వచ్చినా తప్పకుండా మీ వార్డులకు కేటాయించిన అధికారులకు ఫోన్ చేసి సమస్యలు పరిష్కరించుకోండి..మరచిపోవద్దు ఏ చిన్న సమస్య వచ్చినా ఆ మూడు రోజులు ఏ సమయంలోనైనా ఫోన్ చేయండి,సమస్యలు పరిష్కరించుకోండి. మరి ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ అధికారులకు డ్యూటీ అంటే ప్రేమ ఎక్కువ నరసింహ మూర్తి, రానెమ్మా,రిజ్వాన అధికారులు ఉదయం 4 గతలకు మీరు ఫోన్ చేసినా ఏమి అనుకోరు,తప్పకుండా మి సమస్యలు పరిష్కరిస్తారు.నిన్న జరిగిన సంఘటన దృష్టిలో పెట్టుకొని నంద్యాల మున్సిపల్ అధికారులు వేకువజాము నుంచే ప్రజలకు అందుబాటులో వుంటూ చరిత్ర సృష్టిస్తున్నారు.నంద్యాల నందనవనం కావాలంటే ప్రతి పౌరుడు సమస్యలు పరిష్కరించే అధికారులకు ఫోన్లు చేసి సమస్యలు పరిష్కరించుకుంటారు అని ఆశిస్తున్నాను.

# ఎస్సీ ఎస్టీలను కించపరిస్తే ఊరుకోం

- -ఎమ్మెల్యే ఆర్డర్ కు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి క్షమాపణ చెప్పాలి
- -నందికొట్కూరులో ప్రోటోకాల్ పాటించని అధికారులను సస్పెండ్ చేయాలి
- -త్వరలో నందికొట్కూరులో దళిత గిరిజనుల సంఘాల ముఖ్య నేతలతో సమావేశం.

ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు సెప్టెంబర్ 06:

రాష్ట్రంలో అట్టడుగున నివసిస్తున్న ఎస్సీ ఎస్టీలను రాజకీయ నాయకులు కించపరిస్తే ఊరుకునేది లేదని ఆంధ్ర ప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ధ్వజమెత్తారు.

బుధవారం నంద్యాల జిల్లా కేంద్రంలోని పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మాట్లాడుతూ కేవలం దళిత ఎమ్మెల్యేలున్న నియోజకవర్గాల్లో పార్టీ ఇన్చార్జిలుగా అగ్రవర్ణాల వారిని వైయస్సార్ పార్టీ నియమించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.మెజార్టీతో గెలుపొందిన దళిత ఎమ్మెల్యే తోగురు ఆర్థర్ కు కనీసం గౌరవం ఇవ్వకుండా నందికొట్కూరు మార్కెట్ యార్డ్ ప్రమాణస్వీకారోత్సవానికి ప్రోటోకాల్ ప్రకారం పిలవకుండా కార్యక్రమం నిర్వహించడం పూర్తి బాధ్యత అధికారులు వహించాలని కోరారు. నందికొట్కూరులో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులను ముఖ్యంగా వ్యవసాయ శాఖ అధికారిని సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఫ్లెక్సీలో మంత్రి ఆర్కే రోజా పేరు కింద వేశారని ప్రారంభోత్సవ కార్యక్రమానే మంత్రి రోజా నిలిపివేయడం మనకు తెలిసిందే మరి నందికొట్కూరులో ఎమ్మెల్యే ఫోటో లేకుండా, ఎమ్మెల్యేను పిలవకుండా ప్రారంభోత్సవాలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. పేరు కింద వేసినందుకే ప్రారంభత్సవాలు ఆపారే ప్రజలచే ప్రజల చేత ఎన్నుకోబడిన దళిత ఎమ్మెల్యేకు గౌరవం ఇవ్వరా. అగ్రవర్ణాలకో న్యాయం, దళితులకో న్యాయమా అని సూటిగా నిలదీశారు.

రిజర్వేషన్ల మేరకు పదవులను మాత్రం ఎస్సీలకు ఇచ్చి వారిపై పెత్తనం తనవారితో చేయించడమే లక్ష్యంగా పాలకులు వ్యవహరిస్తున్నారని అన్నారు. నందికొట్కూరు నియోజకవర్గంలో పెత్తందారుల పెత్తనాన్ని అణచివేయాలని, అగ్రవర్ణ కులానికి చెందిన ఓ చైర్మన్ చెప్పిందే వేదం అంటూ వాలకవర్గం వ్యవహరించడం సరైనది కాదని అన్నారు.

వైఎస్ఆర్సిపి షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఎమ్మెల్యేకు క్షమాపణ చెప్పాలని కోరారు. ఎస్సీ ఎస్టీ సంఘ నాయకులతో చర్చించి అతి త్వరలోనే నందికొట్కూరు కేంద్రంగా ముఖ్య నేతల సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. నందికొట్కూరు విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జోక్యం చేసుకొని ఎస్సీ ఎస్టీల మనోభావాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, గిరిజన సంఘ నాయకుడు జయరాం నాయక్,దళిత నాయకుడు సుబ్బన్న, ముసలమడుగు భీమన్న, విక్రమ్ నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు.





## సిఎం జగన్‌కు చంద్రబాబు సెల్ఫీ చాలెంజ్.

ఆంధ్ర ప్రగతి ఉరవకొండ సెప్టెంబర్ 06:

కౌకుంట్ల గ్రామ పరిధిలో హంద్రీ కాలువ, పవన విద్యుత్ ప్రాజెక్ట్, డ్రిప్ ఇరిగేషన్ పై సెల్ఫీలు దిగి ప్రభుత్వానికి సవాల్హంద్రీనీవా కాలువల పనుల్లో ఎవరి హయాంలో ఎంత ఖర్చు పెట్టారో చెప్పగలరా అంటూ చంద్రబాబు ప్రశ్న

టీడీపీ హయాంలో గ్రీన్ ఎనర్జీ పాలసీ ద్వారా వచ్చిన విండ్ ఎనర్జీ టవర్స్ ను చూపిస్తూ సెల్ఫీ దిగిన చంద్రబాబు

విండ్ ఎనర్జీ, సోలార్ ఎనర్జీ ల ద్వారా ఎవరి హయాంలో ఎంత ఉత్పత్తి జరిగిందో చెప్పగలరా అంటూ జగన్ కు చాలెంజ్

నాడు డ్రిప్ ఇరిగేషన్ కు ఇచ్చిన సబ్సిడీ లను ప్రస్తావిస్తూ....అనంతపురంలో మొదలు పెట్టిన సామాజిక డ్రిప్ ప్రాజెక్టు ఏమైంది అంటూ ప్రశ్నించిన చంద్రబాబు నాయుడు

ఇదీ ప్రజలకు మేలు చేసే విధానం అంటూ చంద్రబాబు కామెంట్

## తెలంగాణ గవర్నర్‌గా సూపర్ స్టార్ రజినీకాంత్?



న్యూ ఢిల్లీ సెప్టెంబర్ 06:

తమిళ సినీ సూపర్ స్టార్ రజినీకాంత్‌కు బీజేపీ అగ్రనాయకత్వం బంపరాఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. త్వరలోనే ఆయనకు గవర్నర్ పదవి కట్టబెట్టబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

రజినీకాంత్‌కు ఈ పోస్ట్ ఇవ్వడం ద్వారా దక్షిణ భారతదేశంలో ఆయన చరిష్మా పార్టీకి కలిసి వస్తుందని, ముఖ్యంగా తమిళనాడులో సీఎం స్టాలిన్‌ను కట్టడి చేయవచ్చని బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

ప్రస్తుతం తెలంగాణలో ప్రభుత్వానికి, గవర్నర్‌కు మధ్య ఘర్షణ వాతావరణం కొనసాగుతోంది.

ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాలపై పట్టు ఉన్న రజినీకాంత్‌ను తెలంగాణ గవర్నర్‌గా పంపించే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది.

# ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పులు జరిగేలా చర్యలు తీసుకోండి.

## -వైద్యాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 06: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రిలలోనే గర్భిణీ స్త్రీలు జన్మనిచ్చేలా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి ఆలస్యంగా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, డిసిహెచ్ఎస్ కోఆర్డినేటర్ డా.జఫ్రుల్లా, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.వరప్రసాద్, ఆరోగ్యశ్రీ డిస్టిక్ కోఆర్డినేటర్ రూపేంద్ర నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో లక్ష్యం మేరకు ప్రసవాలు జరిగేలా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మెడికల్ అధికారులను, వైద్య సిబ్బందిని ఆదేశించారు. పిహెచ్ సీలలో కాన్పులు కష్టమై సిజరిన్ చేసే పరిస్థితులు ఏర్పడితే సమీప సిహెచ్ సి లు, ఏరియా ఆసుపత్రులకు రెఫర్ చేసి పంపాలని కలెక్టర్ ఆదేశించారు. పేద ప్రజలు అనవసరంగా ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి డబ్బు వృధా చేసుకోకుండా... ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని గర్భిణీ స్త్రీలలో అవగాహన కల్పించడంతో పాటు హైరిస్క్ గర్భిణీ స్త్రీలను గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే డెలివరీలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఏఎన్ఎం, ఆశా వర్కర్లు తదితర వైద్య సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్య నిమిత్తం నిర్దేశించిన నెలవారీ లక్ష్యాలను ఖచ్చితంగా సాధించాలని కలెక్టర్ సూచించారు. బనగానపల్లి వంద పడకల ఆసుపత్రి స్థాయికి చేరుకున్న నేపథ్యంలో చుట్టుపక్కల గ్రామాలైన ఉప్పలపాడు, అవుకు, టంగుటూరు, పలుకూరు తదితర పిహెచ్సిలను అనుసంధానం చేసి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. అలాగే డోన్ లోని వంద పడకల ఆసుపత్రికి కూడా చుట్టుపక్కల గ్రామాల ను అనుసంధానం చేసి వైద్య సేవలు అందించాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు.

# చీడపురుగులు, తెగుళ్ల వల్ల పత్తి పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోండి.

ఆంధ్ర ప్రగతి పాణ్యం సెప్టెంబర్ 06: తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు మరియు చీడ పురుగులు మరియు తెగుళ్ల వల్ల పత్తి పంట వేసి తీవ్రంగా నష్టపోయిన పంటలను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు పరిశీలించారు.నంద్యాల జిల్లా పాణ్యం మండలం తమ్మరాజు పల్లె గ్రామ రైతులు సుమారు 280 ఎకరాలలో డి, బస్వ-డి, కిలాడి పేర్లుగల పత్తివిత్తనాలు ఖరీఫ్ సీజన్లో సాగుచేశారు.ఈ ఖరీఫ్ సీజన్ లో వర్షాలు తక్కవ పడ్డాయి. ఎంతో వ్యయప్రయసాలతో పంటలను సాగుచేసినా, పత్తి పైరు ఎండిపోకుండా బోరుబావుల ద్వారా అద్దెలు చెల్లించి,నీటిని పొలాలను తడిపినా కూడా,పత్తి చెట్లు కాయలు కాయలేదు. పత్తి చెట్లన్నియూ ఎర్రగా మారి ఎండిపోయాయని గ్రామరైతులు ఆవేదన చెందుతున్నారు. ఎర్రతెగుళ్ళద్వారా పంట పండక ఎండిపోయిందన్నారు నంద్యాల జిల్లా ఎపి రైతుసంఘం ఆధ్వర్యంలో తమ్మరాజుపల్లె గ్రామపు పత్తి వేసిన రైతులతో పత్తి పంట పొలాలను




పరిశీలించడం జరిగింది. రైతులు పంట సాగుకు ఒక ఎకరాకు దాదాపు 50 వేలు రూపాయలు ఖర్చులు అయ్యాయ్యని,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బరాయుడు, రైతు సంఘం జిల్లానాయకులు పిన్నాపురం ప్రసాద్ లకు తెలిపారు.వీరుమాట్లాడుతూ, సంబంధిత వ్యవసాయ అధికారులు వెంటనే పత్తి పంటలను పరిశీలించి, ఉన్నతా ధికారులకు తెలియజేసి, రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ బాలచంద్రుడు,ఆకులవెంకట సుబ్బయ్య, ఆకుల రామాంజనేయులు, కె.మద్దిలేటీ, టేకురు అచ్చన్న,వెంకటరాముడు, జి. పుల్లయ్య, శివుడు, గోరుకల్లు మహేంద్ర, కట్టుబడి బాలమద్దిలేటీ, కట్టుబడి లక్ష్మన్న,, శ్రీరాములు, మండ్ల మధుసూదన్ నాయుడు రైతులు, కౌలురైతులు పాల్గొన్నారు.



# ఇండియా పేరు మార్పుపై రోజా స్పందన

మన దేశం పేరును ఇండియా నుంచి భారత్ గా మారుస్తున్నారనే అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. దీనిపై ఏపీ మంత్రి రోజా స్పందించారు. ఇండియా పేరును భారత్ గా మారిస్తే మంచిదేనని చెప్పారు. ఇంగ్లీష్ లో ఇండియా అని పిలవడం కంటే మన భాషలో భారత్ అని పిలవడం బాగుంటుందని అన్నారు. భారత్, భారతదేశం అనే పదాలు చిన్నప్పటి నుంచి మనకు సుపరిచితం అని చెప్పారు. ఇండియా పేరును భారత్ గా మారిస్తే స్వాగతిస్తానని అన్నారు. తిరుమల శ్రీవారిని ఈరోజు రోజా దర్శించుకున్నారు. దర్శనానంతరం మీడియాతో మాట్లాడుతూ ఆమె పై వ్యాఖ్యలు చేశారు.



# పులివెందుల నియోజకవర్గంలో వైసీపీకి ఘులక్.

## -మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్న వైసీపీ నేతలు, కార్యకర్తలు

ఆంధ్ర ప్రగతి పులివెందుల సెప్టెంబర్ 06 :

పులివెందుల నియోజకవర్గంలో వైసీపీకి ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు ఘులక్ ఇస్తున్నారు. ఇది వరకే వైసీపీకి పలువురు రాంరాం చెప్పగా..తాజాగా మరికొందరు బి.టెక్ రవి గారికి జై కొట్టారు. వివరాల్లోకి వెళితే అల్రెడ్డి పల్లి,తూపల్లి గ్రామంలోని దేశం గోపినాథ్ రెడ్డి గారితో పాటు 120 మంది పైన తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోగ ఈ కార్యక్రమానికి నిమ్మకాయల మొహమ్మద్ దర్బార్ మరియు మండల కన్వీనర్మునిరెడ్డి ఎస్ఎండి షబ్బీర్,బాలసోమి రెడ్డి, జగన్నాధ రెడ్డి గారి అధ్యక్షతన నియోజకవర్గ ఇంచార్జ్ బి.టెక్ రవి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి రెండు గ్రామాల ప్రజలు భారీ ఎత్తున పాల్గొనటం జరిగింది.

# లోకల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గా ఏజే శేఖర్ రెడ్డి నియామకం

విల్లివాకం న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానం తమిళనాడు, పాండిచ్చేరి లోకల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గా ఏజే శేఖర్ రెడ్డి మళ్లీ నియమితులయ్యారు. ఈ మేరకు తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంప్ కార్యాలయం లో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి తన చేతుల మీదుగా ఉత్తర్వులను అందజేశారు. శేఖర్ రెడ్డిని భూమన కరుణాకర రెడ్డి అభినందించారు.

# యువగలం పాదయాత్ర పై రాళ్ల దాడి దుర్మార్గం ...-ఏవి

ఆంధ్రప్రగతి నంద్యాల సెప్టెంబరు06:



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగల పాదయాత్ర పై భీమవరంలో వైసిపి గుండాలు రాళ్ల దాడి చేయడం దుర్మార్గమైన చర్యగా సీనియర్ టిడిపి నాయకుడు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి విమర్శించారు. నారా లోకేష్ యువగలం పాదయాత్ర రాష్ట్రవ్యాప్తంగా వైసిపి ప్రభుత్వ తీరును ఎండ గడుతూ అధికార పార్టీ ఎమ్మెల్యేల అక్రమాలు అవినీతి అరాచకాలను విమర్శిస్తూ కొనసాగుతున్నదని పేర్కొన్నారు. యువ గలం పాదయాత్ర ప్రారంభమైన సమయం నుండి అడ్డుకోవడానికి వైసీపీ ప్రభుత్వం కుట్రలు కుతంత్రాలు అరాచకాలు దాడులు అక్రమ కేసులు పెడుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. భీమవరంలో యువగలం పాదయాత్ర శాంతియుతంగా కొనసాగుతుండగా వైసీపీ రౌడీలు గుండాలు రాళ్ల దాడి చేసి విధ్వంసం సృష్టించారని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన యువ్వగలం పాదయాత్ర కొనసాగుతుందన్నారు. నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర జననిరాజనం మధ్య కొనసాగు తుండడంతో వైసిపి పార్టీ కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు వైసిపి పార్టీకి త్వరలో బుద్ధి చెప్పే సమయం వచ్చిందన్నారు.

# పార్లమెంట్లో ఎస్సీ వర్గీకరణకు టిడిపి మద్దతు ఇవ్వాలి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 06:

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపన అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నెల18వ తేదీ నుంచి వారం పాటు జరిగే పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి రాజకీయ పార్టీలు వివిధ ప్రజా సంఘాల వారికి, మాదిగ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బాయుకాటి బెనర్జీ ఆధ్వర్యంలో నంద్యాలలో ఉన్నటువంటి రాజకీయ పార్టీల నాయకులకు వినతి పత్రాలు ఇవ్వడంలో భాగంగా ఈరోజు తెలుగుదేశంపార్టీ నంద్యాల నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి గారి కార్యాలయంలో ఇంచార్జ్ చంద్రబాబు పర్యటన ఉన్నందున తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వచ్చినటువంటి రాష్ట్ర అధ్యక్షులు బాయికాటి బెనర్జీ ఆధ్వర్యంలో దాదాపుగా వందమంది ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు రావడం జరిగింది. భూమా బ్రహ్మన్న ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మద్దికేర కైలాస్ కు వినతిపత్రం ఇచ్చి పార్లమెంటు సమావేశాలలో టిడిపి ఎంపీలు వర్గీకరణ బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరడం జరిగింది.ఈవిషయాన్ని భూమా బ్రహ్మానందరెడ్డి ద్వారా కచ్చితంగా చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# ఆర్ ఎస్ యు రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయండి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 6:

నంద్యాల జిల్లాలో ఉన్నటువంటి రామకృష్ణ విద్య సంస్థల అధినేత రామకృష్ణారెడ్డి గారి చేతుల మీదుగా కరపత్రం విడుదల చేయడం జరిగింది సెప్టెంబర్ నెల 7,8 తేదీల్లో గుంటూరులోని అంబేద్కర్ భవన్ లో జరిగే రెవల్యూషనరీ స్టూడెంట్ యూనియన రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆర్ఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యను కాపాడుకుందాం! దేశాన్ని రక్షించుకుందాం!! అనే అంశం పైన ఆర్ ఎస్ యు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరగనున్న ఈ సదస్సును విద్యార్థిని విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.విద్యను కాపాడుకునేందుకు భవిష్యత్ ఉద్యమ కార్యాచరణపై చర్చించేందుకు సెప్టెంబర్ నెల 7,8 తేదీలలో రాష్ట్ర సదస్సు గుంటూరు వేదిక రెండు రోజులు పాటు నిర్వహిస్తున్నామన్నారు.ఇందులో భాగంగా మొదటి రోజు సదస్సు,రెండవ రోజు రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఉంటుందన్నారు.కావున ఈ సదస్సుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థిని,విద్యార్థులు,మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# భారత్ జోడో సమ్మేళన యాత్రను జయప్రదం చేయండి.

## -జే. లక్ష్మీ నరసింహ యాదవ్, డీసీసీ అధ్యక్షుడు నంద్యాల పార్లమెంటు

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 6 :
బుధవారం నంద్యాల పార్లమెంటు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం నందు పత్రిక సమావేశంలో లక్ష్మీ నరసింహ యాదవ్ ప్రధాని మోడీపై నిప్పులు చెరిగారు బీజేపీ మొసలి కన్నీరుని ప్రజలు గమనిస్తున్నారని డీసీసీ అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ యాదవ్ అన్నారు. గ్యాస్ ధర పెంపుతో రూ.8.33 లక్షల కోట్ల దోపిడీ చేశారని... ఎన్నికలముందు పేదలపై సవతి ప్రేమ చూపిస్తున్నారని విమర్శించారు. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఎన్నికల నాటకాలను ప్రజలందరూ గమనిస్తున్నారని లక్ష్మీ నరసింహ యాదవ్ గారు పేర్కొన్నారు. దేశంలో త్వరలో జరగబోయే ఐదు రాష్ట్రాల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, గత పదేళ్లలో రెట్టింపు చేసిన గ్యాస్ బండ ధరపై హటాత్తుగా రూ.200 తగ్గించారని అన్నారు. బుధవారం లక్ష్మీనరసింహ యాదవ్ అన్నారు. బీజేపీ మొసలి కన్నీరును, అదే విధంగా ఎన్నికల ముందు పేదలపై కురిపిస్తున్న సవతి తల్లి ప్రేమను అందరూ గమనిస్తున్నారని తెలిపారు. అదానీ అక్రమ ఆర్థిక లావాదేవీలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించేందుకే కంటి తుడుపు చర్యగా రూ.200 తగ్గిస్తున్నామని కేంద్రం ప్రకటించింది."ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్నా దేశం లక్షల కోట్ల రూపాయిల అప్పుల్లో కూరుకుపోయిన దానిపై కేంద్రం సమాధానం చెప్పాలి. 2014 కాంగ్రెస్ పార్టీ అధికారంలో నుంచి దిగే సమయానికి గ్యాస్ సిలెండర్ ధర రూ.480 ఉండేది. గత పదేళ్ల కాలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ధరలను పెంచుతూ ప్రస్తుతానికి రూ.1053 చేసింది. వంటకు వాడుకునే ఆయిల్ ధరలు 2014 నుంచి 2023 నాటికి లీటర్ రూ.35 నుంచి రూ. 120కు చేరింది. గత పదేళ్లలో పెట్రోల్ ధరలు కూడా రూ.66 నుంచి రూ.110కు పెరిగాయి. దశాబ్ధకాలంలో అంతర్జాతీయ మార్కెట్ లో క్రూడాయిల్ ధరలు మాత్రం బ్యారెల్ కు 101 డాలర్ల నుంచి 86 డాలర్లకు తగ్గిన విషయాన్ని అందరూ గమనించాలి" అని ప్రజలను కోరారు.

గ్యాస్ ధరల పెంపుతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రూ.8,33,640 కోట్లను పేదల నుంచి దోపిడీ చేసిందని లక్ష్మీ నరసింహ యాదవ్ విమర్శించారు. ఉజ్వల పథకం కింద 2017 నుంచే రూ.68,702 కోట్ల ప్రజా ధనాన్ని లూటీ చేశారని వెల్లడించారు. 2020 నుంచి నగదు బదిలీ పథకం అంటూ కనీసం సబ్సిడీ కూడా సరిగ్గా అందించడం లేదన్నారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతో పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీరు తీవ్ర ఆక్షేపణీయంగా ఉందన్నారు. మణిపూర్ లో క్రైస్తవులు, గిరిజనులపై జరిగిన దాడులు విష?యంలోనూ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు కనీసం ఒక మాట మాట్లాడక పోవడం సిగ్గు చేటని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి జగన్ కేసుల భయంతో కేంద్రం అడుగులకు మడుగులెత్తుతున్నారని విమర్శించారు. కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు లక్ష్మీ నరసింహ యాదవ్ గారు పిలుపునిచ్చారు అదే



విధంగా రేపు జరగబోయే భారత్ జోడో సమ్మేళన యాత్రను జయప్రదం చేయాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు పిలుపునిచ్చారు . సరిగా ఏడాది క్రితం రాహుల్ గాంధీ సెప్టెంబర్ 7 నా కన్యాకుమారి సముద్రపు తీరం నందు మొదలు పెట్టిన యాత్ర కాశ్మీర్ లో గల లాల్ చౌక్ దగ్గర ముగింపు చేశారు మొత్తం 4050 కిలోమీటర్స్ పాదయాత్ర ను జయప్రదంగా ముగించారు వారి పాదయాత్రకు సంఘిబావంగ భారత్ జోడో సమ్మేళన యాత్రను నంద్యాల జిల్లా నందు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి గాంధీ చౌక్ వరకు వేలాది మందిగా పాదయాత్ర చేయడం జరుగుతుంది అని లక్ష్మీ నరసింహ యాదవ్ గారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్యా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల మోహన్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఊకొట్టు వాసు, జిల్లా ఉపాధ్యక్షుడు బాలస్వామి , జిల్లా యస్సి సెల్ అధ్యక్షులు నాగలింగమ్, జిల్లా కార్యదర్శి పాణ్యం నియోజకవర్గం కో ఆర్డినేషన్ సభ్యులు వడ్డే సాంబ శివుడు , నంద్యాల నియోజకవర్గం కో ఆర్డినేషన్ సభ్యుడు ఫరూక్ , జిల్లా కార్యదర్శి రహిమాన్, జిల్లా నాయకులు మనాపటి శ్రీనివాసులు గౌడ, స్వర్ణ సుప్రవీన, సురేంద్ర రెడ్డి, అదం, మధు, ఆనందరావు, సలీం, రఫీ, శంసుల్, మరియు మిగతా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఈ ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించాలి.






ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 06:
కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్18 నుంచి 22 వరకు జరిగే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో నేఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదింప చేయాలని ప్రధాన డిమాండ్తో మన శ్రీ మందకృష్ణ మాది గారి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలను, ప్రజాసంఘాలను, విద్యార్థి సంఘాలను కలుపుకొని ఉద్యమం తీవ్రతరం చేస్తున్నట్లు అందుకు అనుగుణంగా రేపు ఎన్ని ప్రధాన పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశాలు ,ఎల్లుండి నుంచి నంద్యాల జిల్లా కేంద్రంతో పాటుగా అన్ని నియోజకవర్గ కేంద్రాలు మరియు మండల కేంద్రాలలో దీక్షలు నిరసన కార్యక్రమాలకు పెద్ద ఎత్తున పిలిపించిన నేపథ్యంలో వీటిని విజయవంతం చేయడం కోసం నంద్యాల కేంద్రంగా అన్ని ప్రధాన పార్టీల జిల్లా కార్యాలయాలకు వెళ్లి మద్దతు కోరినట్లు ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బాయికాటి బెనర్జీమాదిగ , ఎం ఎస్ పి జిల్లా నాయకులు నరసింహులు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాకు కన్వీనర్ ద్వారపూడి నరసింహులు మాదిగ, ఎమ్మార్పీఎస్ నంద్యాల డివిజన్ నాయకులు వెంకటేశ్వర్లు మాదిగ తెలిపారు తెలిపారు.

ముఖ్యంగా ఈ పార్లమెంటులో ఇల్లు పై పార్లమెంట్లో మాట్లాడాలని , కేంద్రంలో ఉన్న అధికార బిజెపి వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని చెప్పినా విధంగా బిల్లు పెట్టే విధంగా పార్లమెంటులో తమ గళం వినిపించాలని,అవసరమైతే ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని ఒప్పించి ఒక ప్రైవేటు బిల్లు పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అలాగే సుప్రీంకోర్టు సూచించిన విధంగా ఏ రాష్ట్రమైతే వర్గీకరణ చేసుకోవచ్చు అనే అంశాన్ని తీసుకొని ఏపీలోనైనా వర్గీకరణ చేపట్టాలని ఎన్ని ప్రయత్నాలు జరిగినా వర్గీకరణ పై వైసీపీ పార్టీ యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని చెప్పేసి నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డిని కలిసి ఆయన నివాసం దగ్గర వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

ఇక నిత్యం పేదల పక్షాన పోరాడే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయం లో జిల్లా ముఖ్య నేత రంగనాయకులు గారిని, అలాగే బాబా ఫక్రుద్దీన్ ని ఇతర ముఖ్య నేతలను కలిసి పేదల్లో అత్యంత పేదలైన ఎస్సీలలోని 59 ఉపకులాలకు సమాన రిజర్వేషన్ వాటా అంది ఎందుకు తమ న్యాయమైన పోరాటానికి ప్రత్యక్షంగా పరోక్షంగా అండగా నిలబడాలని కోరడం జరిగింది. మీరు కూడా స్పష్టంగా మా మద్దతు తెలియజేయడం జరిగింది.

అలాగే టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దికేర కైలాస్ని కలిసి రెండు రోజుల్లో చంద్రబాబు నాయుడు వచ్చే నేపథ్యంలో ఒక ప్రధాన ప్రతిపక్ష పార్టీగా మాదిగల పక్షాన వర్గీకరణ పక్షాన నిలబడాల్సిన అవసరం ఉందని 59 ఉపకులాలకు సమన్యాయం జరిగే వర్గీకరణపై అటు ఢిల్లీలోని తమ ఎంపీల చేత అలాగే ఆ బిల్లు ఆమోదించేందుకు బిజెపిపై అలాగే ఆ బిల్లు ఆంధ్రప్రదేశ్లో ఇంప్లిమెంట్ అయ్యేందుకు వైసిపి పై తమ గళం వినిపించి ఎట్టకేలకు వర్గీకరణ చేసి పెద్దమాదిగనైతమన్న మాటలను నిలబెట్టుకోవాలని కోరడం జరిగింది. అలాగే నంద్యాలలో జరిగే ఎమ్మార్పీఎస్ ఆందోళనలకు అండగా నిలబడాలని కోరడం జరిగింది. టిడిపి నాయకులు కూడా దీనికి అనుకూలంగా మాట్లాడడం జరిగింది.

ఇక అధికారంలో ఉన్న బిజెపి పార్టీ రాష్ట్ర ముఖ్య నేత, మరియు విజయవాడ ఇంచార్జ్ ఖాదర్బాద్ నరసింహారావుని నివాసంలో కలిసి వర్గీకరణ పై ఇక నానుపోడు ధోరణి ప్రదర్శించకుండా ఖచ్చితంగా ఈ పార్లమెంటు సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టే విధంగా తమ జాతీయ నేతలకు తక్షణమే మాదిగల మాదిగ ఉపకులాల ఎస్సీల ఉపకులాల బాధలు యుద్ధప్రాతి పరికరం తెలియజేయాలని కోరడం జరిగింది వారు కూడా ఖచ్చితంగా వర్గీకరణ చేసే బాధ్యత బిజెపి తీసుకుంటుందని కచ్చితంగా తీరిన పెద్దల దృష్టికి పంపిస్తామని చెప్పడం జరిగింది.అలాగే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఎం కార్యాలయం వెళ్లి అక్కడున్న నేతలు ముఖ్య నేతలు రమేష్ ని, లక్ష్మణ్ ని, నరసింహని వినతి పత్రం ఇచ్చి కలవడం జరిగింది. కచ్చితంగా కేంద్రంలో రాష్ట్రంలో వర్గీకరణకు కమ్యూనిస్టు పార్టీలో అండగా నిలబడాలని కోరడం జరిగింది. ఇక కమ్యూనిస్టు పార్టీ నేతలు మాట్లాడుతూ ఎన్ని అడ్డంకులు ఎదురైనా న్యాయం వైపే మేము ఉంటామని గతంలో వర్గీకరణ న్యాయమని చెప్పి మా కార్యాల ముందర ధర్నాలు చేసినా కూడా నీతి నిజాయితీకి నిలబడ్డామని వర్గీకరణమే ఇప్పటికీ అప్పటికి ఎప్పటికీ అనుకూలమని చెప్పడం జరిగింది. దీన్ని ప్రభుత్వాలు నానుపకుండా వెంటనే నిర్ణయం తీసుకోవాలని లేకపోతే ఎంఆర్పిఎస్ చేయబోయే న్యాయమైన పోరాటంలో నిరసనలకు ప్రత్యక్షంగా మేము కూడా పాల్గొంటామని చెప్పి మద్దతు ఇవ్వడం జరిగింది.అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో అలాగే వైయస్సార్ పార్టీకి సంబంధించిన మైనార్టీ నాయకులు మరియు ప్రస్తుత ఎమ్మెల్సీ ఇస్సాకు భాష ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి అసెంబ్లీలో చేసిన వర్గీకరణ తీర్మానాన్ని





గుర్తుచేసి తన తండ్రి ఆశలను నెరవేర్చాల్సిన బాధ్యత కొడుకుగా , ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి పై ఉందని దీనిపై ఏ ఒక్క వర్గం అతి ప్రేమ చూపియడం ఏ ఒక్క వర్గాన్ని నిర్లక్ష్యం చేయడం కాకుండా సామాజిక న్యాయం లో మాల మాదిగలకు మంత్రిత్వంలో సమాన వాటా ఇస్తే మందకృష్ణ మాదిగ అభినందించిన తీరుగానే ఇప్పటికీ మాల, మాదిగ, డక్కలి, చిందు, మోష్టి, ముచ్చలి, బుడగ జంగం, మాల దాసరి, మాదిగ దాసరి ఇలా 59 ఉపకులాలకు అందరికీ సమానంగా రిజర్వేషన్లు అందుతాయి ఇదే సామాజిక న్యాయమని ఇది కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా సమాజ ప్రయోజనాల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిట్టచివరి ఫలాలను పేదలకు అందే విధంగా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని దానికి మందకృష్ణ మాదిగ తరఫున మాదిగ జాతి వర్గీకరణ జరిగి చేయిస్తే రుణపడి ఉంటుందని గుర్తు చేశారు, గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ఉషా మేరా కమిషన్ వేయించి అది కేంద్రానికి పంపి బిల్లు చేసిన కృషిని కూడా వారికి గుర్తు చేశారు. ఇలాగే మిగిలిన ప్రధాన పార్టీలతో పాటుగా బీసీ సంఘాలను కలిసి వచ్చే దళిత సంఘాలను గిరిజన సంఘాలను విద్యార్థి సంఘాలను మొత్తం సమాజాన్ని ఏకం చేసి తమ న్యాయమైన పోరాటంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో తాడో తాడోపేడో తేల్చుకోవడానికి సిద్ధపడి ఈ ఐదు అమృత్ పార్లమెంటు సమావేశాలను మాదిగలకు అమృతాన్ని అందించే విధంగా మలుచుకోవడానికి వర్గీకరణ చేసి 59 ఉపకులాలకు న్యాయం చేయడానికి ఎమ్మార్పీఎస్ ఎలాంటి త్యాగాలకైనా సిద్ధపడుతుందని ఎలాంటి ఉద్యమానికైనా పిలుపునిస్తుందని ఢిల్లీ నుంచి గల్లి వరకు ఉద్యమాలకు మందకృష్ణ మాది కారు పిలుపునిచ్చారు దీనిపై సమాజాన్ని మొత్తం చేసి వర్గీకరణ సాధించుకుంటామని అందుకోసమే ప్రతి ఒక్కరినే ఇంటి దగ్గరికి వెళ్లి కలుస్తున్నామని మా బాధ ఆవేదన మా బిడ్డల భవిష్యత్తు అంధకారంలోకి కాకముందే యుద్ధ ప్రాతికరమైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వర్గీకరణ పై చొరవ చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బాయకాటి బెనర్జీ మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా నాయకులు నరసింహులు మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ నరసింహులు మాదిగ., ఎమ్మార్పీఎస్ నంద్యాల డివిజన్ నాయకులు సనికేల వెంకటేశ్వర్లు మాదిగ, అను పూరి శ్రీనివాసులు మాదిగ, జి విక్టర్ మాదిగ, బొచ్చు రాజు మాదిగ, మహానంది మండల నాయకులు మధు మాదిగ, నంద్యాల మండలం నాయకులు బాబు చి నగర్ బన్నీ మాదిగ, చంటి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.





# నారా లోకేష్ పై రాళ్ళ దాడి చేసిన వైసీపీ గుండాలను వెంటనే అరెస్టు చేయాలి.

## -తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ డిమాండ్

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 06:
రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం యువత భవిష్యత్తు కోసం ప్రజా చైతన్యాన్ని లక్ష్యంగా పెట్టుకొని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ బాబు గారు యువగళం పాదయాత్ర నిర్వహించారు అందులో భాగంగానే నిన్నటి రోజున భీమవరంలో పర్యటన నిర్వహించడం జరిగింది భీమవరం స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ వైసిపి కిరాయి గుండాలను పంపి యువగళం లో భవనాలపై నుంచి రాళ్ల దాడి చేయడం జరిగింది వెంటనే

యువగళం టీమ్ వారిని పట్టుకొని దేహశుద్ధి చేయడం జరిగింది ఈ విషయంపై రాష్ట్ర ప్రజానీకం తీవ్రంగా వ్యతిరేకించాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తక్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి అరాచక పాలన వెలుగులో తీసుకొచ్చినటువంటి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పై దాడిని తీవ్రంగా ఖండించారు ఇది రాజ్యాంగ విరుద్ధమని తెలియజేశారు ఎందుకు వైసిపి పార్టీ శ్రేణులకు



రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి అరాచకాలు బయటపడితే దాడికి సిద్ధమవుతారా అని సభాముఖంగా ప్రశ్నించారు ఈ దాడి పై రాష్ట్ర ప్రజలు ఆగ్రహం తో ఉన్నారు అని తెలియజేసారు వచ్చే ఎన్నికల్లో మీకు ప్రజలే బుద్ధి చెప్పి దేహశుద్ధి చేస్తారు అని తెలియజేసారు ఈ నెల 8వ తేదీన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పర్యటన నంద్యాల జిల్లా పర్యటన లో భాగంగా నాలుగు గంటల 45 నిమిషాలకు స్థానిక నంద్యాల పట్టణంలో చుట్టుపక్కల గ్రామాల్లో ప్రజలు ,విద్యార్థులు, రైతులు,కార్మిక కర్షకులు తెలుగుదేశం పార్టీ శ్రేణులతో అందరూ కలిసి భారీ ఎత్తున నంద్యాల పట్టణంలో గాంధీ చౌక్ లో భారీ బహిరంగ సభ పిలుపునిచ్చారు. దీనిని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు రాష్ట్ర ప్రజల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రజలంతా పోవాలి జగన్ రావాలి బాబు అని కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నంద్యాల పట్టణ అధ్యక్షులు మానియర్ ఖలీల్, టిడిపి ఫ్లోర్ లీడర్ మహబూబ్ వలి, టిడిపి ఒకటో వార్డు కౌన్సిలర్ నాగార్జున, 35 వార్డు టిడిపి ఇన్చార్జ్ నూరు భాష, టిడిపి యూత్ అధ్యక్షుడు గుల్లి, టిడిపి సీనియర్ నాయకులు అబ్దుల్ రషీద్ మొదలైన వారు పాల్గొన్నారు.

# బాలకృష్ణులతో బాల అకాడమీ

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 06:
నంద్యాల పట్టణంలోని బాల అకాడమీ రవీంద్ర హై స్కూల్ నందు శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని విద్యార్థుల చేత శ్రీకృష్ణ వేషధారణ వేయించి ద్వారకను తలపించేలా పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీ లత, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మరియు మాధవీ లత మాట్లాడుతూ...శ్రీ శోభకృతు సంవత్సర దక్షిణాయన శ్రావణ బహుళాష్టమి కృత్తిక నక్షత్రం నాలుగో పాదం బుధవారం నాడు అర్ధరాత్రి యదువంశంలో దేవకి వసుదేవుల పుత్రునిగా శ్రీకృష్ణుడు జన్మించాడు. బాలకృష్ణుడు దిన దిన ప్రవర్ధ మానమగుచు తన లీలా వినోదులచే బాల్యం నుండి అడుగడుగునా భక్తులకు జ్ఞానోపదేశం చేస్తూ వచ్చినాడు. ఈ బాలకృష్ణుడు ఇంటింటా తన స్నేహితులతో వెన్న ముద్దలు దొంగలిస్తూ వెన్నదొంగగా ముద్ర వేసుకున్నాడు. అలా వెన్నముద్దల దొంగతనంలో కూడా మానవులకు అందని దేవరహాస్యం ఉంది. వెన్న జ్ఞానానికి సంకేతంగా చెబుతారు. పెరుగును మదించగా మదించగా కానీ వెన్న లభ్యం కాదు కదా! అట్టి తెల్లని వెన్నను తాను తింటూ ఆ అజ్ఞానం అనే నల్లటి కుండను బద్దలు కొట్టి మానవులలో జ్ఞానజ్యోతిని వెలిగించడమే కృష్ణ సందేశంగా భావించాలి అని చెప్పారు. అలాగే చిన్నారి చేష్టలలో మరో సందేశాన్ని చెప్తారు. గోపికలు కుండలలో ఇండ్లకు నీళ్లను యమునా నదిలో నుండి తీసుకుని వెళుతూ ఉంటే రాలని విసి చిల్లుపెట్టేవాడట. అలా ఆ కుండ మానవ శరీరము అనుకుంటే ఆ కుండలోని నీరు అహంకారం. ఆ అహంకారం కారిపోతేనే గాని జీవికి ముక్తి లభించదని ఇలా వారి లీలలలోని ఆంతర్యాన్ని గుర్తు చేసుకున్నారు. ఒక చిన్నతనం నుండి అనేక మంది రాక్షసులను సంహరిస్తూ దుష్ట శిష్ట రక్షణ కావిస్తూ కురుపాండవ సంగ్రామంలో అర్జునునకు రథసారధి అయ్యి అర్జునునిలో ఏర్పడిన అజ్ఞానాంధకారాన్ని తొలగించుటకు విశ్వరూపాన్ని చూపించి గీతను



బోధించి తద్వారా మానవాళికి జ్ఞానామృతాన్ని ప్రసాదించాడు. కృష్ణ తత్వాన్ని కొనయాడి చెప్పుటకు వెయ్యి తలలు కలిగిన ఆదిశేషులకే సాధ్యం కాదని విద్యార్థులకు వివరించారు.

ఇంతటి గొప్ప కృష్ణ భగవానుని జ్ఞానబోధతో మానవుడు తనలో ఉన్నటువంటి జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని అజ్ఞానాంధకారాన్ని పోగొట్టుకోవాలని విద్యార్థులకు సూచించారు. చిన్నారులు కృష్ణుడు, బలరాముడు మరియు గోపికల వేషదారణలతో అందరిని అబ్బురపరిచారు.

# సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న బస్సు యాత్ర ముగింపు సభను జయప్రదం చేయండి

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 06:
రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి. నిదానంతో రాష్ట్రంలోని 26 జిల్లాలలో పర్యటించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి చైతన్యం చేసి సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త బస్సుజాత ఈనెల 8వ తేదీ తిరుపతిలో జరుగుతున్న ముగింపు బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఐ జిల్లా కార్యాలయంలోవాల్ పోస్టర్లును విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సహాయ కార్యదర్శి. ఎస్. బాబా ఫకృద్దీన్ జిల్లా కార్యవర్గ సభ్యులు. ఎస్ సుంకయ్య. మోటారాముడు. సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్ సహాయ కార్యదర్శి సోమన్న. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు. ఏఐటీయు సీ కార్యదర్శి శ్రీనివాసులు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఏ.ధనుంజయుడు. తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ.

దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటీకరణ చేస్తూ అంబానీ ఆదానిలకు ఊడిగం చేసే విధానాన్ని దేశ ప్రజలందరూ వ్యతిరేకించాలని. దేశంలో నిత్యావసర ధరలు పెరిగి పేద ప్రజలు ఇబ్బంది పడుతుంటే వాటిని పట్టించుకోక మతోన్మాదంతో దేశ ప్రజల మధ్య ఐక్యతను కాలరాసే ప్రయత్నం చేస్తున్న.మోడీ. అమిత్ షా ప్రయత్నాలను తరిమికొట్టి దేశాన్ని కాపాడాలని అన్నారు.
రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం స్వాతంత్రం వచ్చినప్పటి నుండి నేటి వరకు ఏ పాలకులు చేయని లక్షల కోట్లు అప్పులు రాష్ట్ర ప్రభుత్వము చేయడము ప్రజలందరూ గమనిస్తున్నారని ప్రజా వ్యతిరేక నిర్ణయాలను చేస్తున్న జగన్మోహన్ రెడ్డి నుండి రాష్ట్రాన్ని రక్షించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న విధానాలను సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో 26 జిల్లాలోనూ ప్రకటించి ప్రజలను ఐక్యపరిచి సెప్టెంబర్ 8వ తేదీ తిరుపతి నగరంలో ముగింపు భారీ బహిరంగ సభ జరగనున్నదని ఈ సభకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి. రాజా. సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ కె. నారాయణ. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ శాసనసభ్యులు. కామ్రేడ్ కే రామకృష్ణ గారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు ముప్పాళ్ళ. నాగేశ్వరరావు.జెవివి సత్యనారాయణ మూర్తి గార్లు. సిపిఐ. జాతీయ రాష్ట్ర నాయకులు పాల్గొంటారని నంద్యాల జిల్లాలోని పార్టీ నాయకులు. కార్యకర్తలు ప్రజలు రైతులు బహిరంగ సభను జయప్రదం చేసేందుకు కదం తొక్కుతూ కదిలి రావాలని పిలుపునిచ్చారు.






# మౌలాలి స్వామి సరిగెత్తు లో ప్రత్యేక పూజలు చేసిన టిడిపి నాయకులు తులసిరెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ సెప్టెంబర్ 06:.
కొత్తపల్లి గ్రామంలో మౌలాలి స్వామి సరిగెత్తు సందర్భంగాకొబ్బరికాయలు కొట్టి పూజ నిర్వహించిన ప్రముఖ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి నంద్యాల జిల్లా,ఎన్. కొత్తపల్లె గ్రామంలోని మౌలాలి స్వామి జాతర సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకుడు ప్రముఖ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి మౌలాలి స్వామివారి దర్శనం మ్రొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తాతిరెడ్డి శేఖర్ రెడ్డి, జమాల్ బాషా, సర్పంచ్ నారాయణ, మరియు టి.టి.ఆర్ అసోసియేట్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహానంది దేవస్థానంలో ఘర్షణ.





ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 06: మహానంది దేవస్థానం లో ఘర్షణ బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. ధ్యాన మండలి చెందిన సభ్యులు కొంతమంది మహానంది క్షేత్రంలోనికి ఉచిత దర్శన నిమిత్తం వెళ్లడానికి ప్రయత్నించినట్లు తెలుస్తుంది. ఆ సమయంలో క్షేత్రంలో మహా మంగళ హారతులు కార్యక్రమం జరుగుతూ ఉన్నందున ప్రధాన ఆలయాల్లోకి ప్రవేశించడానికి ప్రవేశ రుసుము చెల్లించాల్సి ఉంటుందని కొంత సమయం తర్వాత ఉచిత దర్శనానికి అనుమతిస్తామని ఆలయ సిబ్బంది వారికి తెలియపరిచినట్లు సమాచారం అయినా కూడా వినకుండా ఆలయ సిబ్బందిపై దాడికి పాల్పడినట్లు తెలుస్తుంది. ఆలయ ఈవో కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ఘర్షణకు సంబంధించిన పంచాయతీ మహానంది పోలీస్ స్టేషన్కు చేరినట్లు సమాచారం.

# చంద్రబాబు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకోనున్న గోగిశెట్టి నరసింహారావు.

**- వీరారెడ్డిపల్లె నుండి అభిమానులతో కార్యకర్తలతో కలిసి బనగానపల్లె కు పయనం**

**- రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించాలని కోరనున్న గోగిశెట్టి**



ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల సెప్టెంబర్ 6:
ఈనెల 8న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు బనగాన పల్లె కు రానున్న సందర్భంగా చంద్రబాబు నాయుడు సమక్షంలో హైకోర్టు అడ్వకేట్ డా. గోగిశేట్టి నరసింహారావు, టిడిపి తీర్థం పుచ్చుకోనున్నరుని తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన మాజీ సీఎం చంద్రబాబు నాయుడు బనగానపల్లె లో ' బాబు షూరిటి – భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం చేపట్టేందుకు వస్తున్నారు. ఈ మేరకు క్యాకర్తలు తో అభిమానులు తో అందరం వీరారెడ్డి పల్లె నుండి వాహనాల్లో పెద్ద సంఖ్యలో తరలివెళ్లి కలుస్తున్నట్లు చెప్పారు. నంద్యాల జిల్లాలో ఎక్కువగా ఉన్న బలిజ కులస్థులకు టిడిపి తరపున ఎంపి టికెట్ ఇవ్వాలనీ కోరనున్నట్లు చెప్పారు. కాపు, బలిజ కులస్తులకు రాజకీయాల్లో సముచిత స్థానం కలిపించాలని కోరుకుంటు రాబోయే ఎన్నికల్లో గెలుపు దిశగా అడుగులు వేస్తామని చెప్పారు